# విశ్వంలో ప్రతి స్థానానికి ఆధ్యాత్మిక వెలుగుని మరియు జ్ఞాన జలాన్ని అందివ్వండి ....... 1-3-83

సదా ఏకీరస స్థితిలో స్థితులు చేసే అవ్యక్త బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా వతనంలో ఆత్మిక సంభాషణ చేసుకున్నారు మరియు వెనువెంట పిల్లల యొక్క మెరుపును కూడా చూశారు. వర్తమాన సమయంలో మధువన వరదాన భూమిలో పిల్లల యొక్క మెరుపు ఎంత వరకు వ్యాపించింది అనేది చూసి హర్షిస్తున్నారు. మధువనం అనే శక్తిగృహం నుండి నలువైపులకి ఎన్ని కనెక్షన్స్ వెళ్ళాయి అని బాప్‌దాదా చూస్తున్నారు. స్థూల పవర్‌హౌస్ నుండి అనేక వైపులకి కరెంట్ కనెక్షన్స్ వెళ్తాయి కదా! అదేవిధంగా ఈ శక్తిగృహం నుండి ఎన్ని కనెక్షన్స్ వెళ్ళాయి అని చూస్తున్నారు. విశ్వంలో ఎన్ని మూలలకు కనెక్షన్స్ వెళ్ళాయి మరియు ఎన్ని మూలలకు ఇంకా వెళ్ళలేదు అని చూస్తున్నారు. ఈరోజుల్లో ప్రభుత్వం వారు కూడా తమ రాజ్యంలో అన్ని మూలలకు, అన్ని గ్రామాలకు నలువైపుల కరెంటు మరియు నీరు యొక్క సౌకర్యం తప్పక ఉండాలి అని ప్రయత్నిస్తున్నారు కదా!

మరి అయితే పాండవ ప్రభుత్వం వారు ఏమి చేస్తున్నారు? జ్ఞాన గంగలు నలువైపులకి వెళ్తున్నాయి. పవర్‌హౌస్ నుండి నలువైపులకు కనెక్షన్స్ వెళ్తున్నాయి. ఏ గ్రామాన్ని అయినా లేదా పట్టణాన్ని అయినా పై నుండి చూస్తే ఎక్కడెక్కడ వెలుగు ఉంది, వెలుగు దగ్గర దగ్గరగా ఉందా లేక దూరంగా ఉందా అనే దృశ్యం అంతా స్పష్టంగా కనిపిస్తుంది కదా! అదేవిధంగా బాప్‌దాదా కూడా వతనం నుండి ఎన్ని వైపులు వెలుగు ఉంది మరియు ఎన్ని వైపులకు ఇప్పటి వరకు వెలుగు చేరలేదు అని చూస్తున్నారు. ఫలితం అయితే మీకు కూడా తెలుసు, దేశవిదేశాలలో కనెక్షన్ ఇవ్వాల్సిన స్థానాలు ఇప్పటికీ చాలా ఉన్నాయి. కరెంట్ మరియు నీరు లేని ప్రదేశానికి విలువ ఉండదు అదేవిధంగా ఎక్కడైతే ఆధ్యాత్మిక వెలుగు లేదా జ్ఞానజలం పూర్తిగా లేకపోతే అక్కడ చైతన్య ఆత్మలు ఏ స్థితిలో ఉంటారు? అంధకారంలో దప్పికతో భ్రమిస్తూ ఉంటారు, తపిస్తూ ఉంటారు. ఇటువంటి ఆత్మల యొక్క విలువ ఎలా ఉంటుంది? వజ్రసమానం మరియు గుడ్డిగవ్వసమానం అని మీరు చిత్రం చూపిస్తారు కదా! అంటే వెలుగు మరియు జ్ఞానజలం లభించటం ద్వారా గుడ్డిగవ్వ నుండి వజ్రంగా అయిపోతారు అంటే విలువ పెరిగిపోతుంది కదా! శక్తిగృహం నుండి విశేష శక్తిని తీసుకుని దేశవిదేశాలలోని పిల్లలు తమ తమ స్థానాలకు చేరుకోవటం బాప్‌దాదా చూస్తున్నారు. ఒకవైపు - పిల్లలపై బాప్‌దాదాకి ఉండే స్నేహం కారణంగా మధువనం అనగా బాప్‌దాదా యొక్క ఇంటి నుండి ఇంటికి అలంకరణ అయిన పిల్లలు వెళ్ళిపోతున్నారు అని అనుకుంటున్నారు. పిల్లలు మధువనానికి వచ్చినప్పుడు మధువనం యొక్క కాంతి మరియు మధుర ఇంటి యొక్క మెరుపు ఎంతో ఉంటుంది! వచ్చినందుకు పిల్లలు కూడా సంతోషంగా ఉంటారు మరియు ఇల్లు కూడా అలంకరించబడి ఉంటుంది. మధువనం వారు కూడా మధువనం యొక్క కాంతిని పెంచే మా స్నేహి సహయోగులు వచ్చారు అని భావిస్తారు. మీరు అక్కడ గుర్తు చేసుకుంటూ ఉంటారు కదా! నడుస్తూ, తిరుగుతూ, లేస్తూ, కూర్చుంటూ మధువనం యొక్క స్మృతి తాజాగా ఉంటుంది అదేవిధంగా బాప్‌దాదా మరియు మధువనం వారు కూడా మిమ్మలందరినీ గుర్తు చేసుకుంటారు. కానీ స్నేహంతో పాటు సేవ కూడా విశేష సబ్జక్టు కదా! అందువలన స్నేహంతో

Created by Universal Document Converter

అయితే పిల్లలందరూ ఇక్కడే ఉండిపోతే బావుండును అని అనుకుంటారు కానీ సేవ కారణంగా నలువైపులకి వెళ్ళవలసే ఉంది కదా! ఇక వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఒకే స్థానంలో కూర్చుని నలువైపుల ఉన్న దీపపుపురుగులు స్వతహాగానే దీపం వద్దకు వచ్చే సమయం కూడా రానున్నది. ఆబూ అంతా మాదే అనే దానికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే చూశారు. ఇప్పుడు అయితే ఇళ్ళు అద్దెకు తీసుకున్నారు కదా! అయినా కానీ కొంత కాంతిని చూశారు. నలువైపుల ఫరిస్తాలే కనిపిస్తారు అటువంటి సమయం వస్తుంది. ఇప్పుడు నోటి ద్వారా సేవాపాత్ర నడుస్తుంది మరియు ఇప్పుడు ఇంకా కొంచెం మిగిలి ఉంది అందువలనే దూరదూరాలకు వెళ్ళవలసి వస్తుంది. శ్రేష్ఠ సంకల్పాల ద్వారా శక్తిశాలి సేవ గురించి గతంలో కూడా చెప్పాను, ఆ సేవ ఇప్పుడు జరగాలి మరియు అంతిమంలో అదే సేవాస్వరూపం స్పష్టంగా కనిపిస్తుంది. మమ్మల్ని ఎవరో పిలుస్తున్నారు, ఎవరో దివ్యబుద్ధి ద్వారా, శుభ సంకల్పం యొక్క పిలుపు అందుతుంది అని అనుభవం చేసుకుంటారు. కొందరైతే దివ్యదృష్టి ద్వారా బాబాని మరియు స్థానాన్ని చూస్తారు. రెండురకాలైన అనుభవాల ద్వారా చాలా తీవ్రగతితో తమ శ్రేష్ఠ గమ్యానికి చేరుకుంటారు. ఈ సంవత్సరం ఏమి చేస్తారు?

ప్రయత్నం అయితే మంచిగా చేశారు. ఈ సంవత్సరంలో మిగిలి పోయిన స్థానాలకు వెలుగు అయితే ఇస్తారు సరే. కానీ అన్ని స్థానాల ఫలితం ఎలా ఉండాలంటే ప్రతి సేవాకేంద్రం, విశేషంగా పెద్ద పెద్ద కేంద్రాలలో ఏమి లక్ష్యం పెట్టుకోవాలంటే ఏదైనా ధర్మ సమ్మేళనం చేస్తున్నప్పుడు అన్ని ధర్మాల వారిని కలుపుతారు కదా లేక రాజకీయనాయకులను పిలుస్తారు, విజ్ఞానం వారిని విశేషంగా పిలుస్తారు రకరకాల వారి స్నేహ కలయిక చేస్తారు; అదేవిధంగా ఈ సంవత్సరం ప్రతి స్థానంలో సర్వ రకాల విశేష వృత్తుల వారు, సంబంధంలోకి వచ్చేవారిని తయారుచేయండి. ఇక్కడ నల్లవారు, తెల్లవారు అన్ని రకాలవారు ఉన్నారు అని మహిమ చేస్తారు కదా! ఒకే స్థానంలో అన్ని రంగుల వారు, అన్ని దేశాలవారు, అన్ని ధర్మాల వారు ఉన్నారు అదేవిధంగా ఇక్కడ అన్ని వృత్తుల వారు ఉన్నారు అని అనాలి. విశేషాత్మలందరు ఒకే పుష్పగుచ్ఛంలో వెరైటీ పుష్పాల వలె కనిపించాలి. ప్రతి సేవాకేంద్రంలో ప్రతి వృత్తికి సంబంధించిన విశేషాత్మల సంఘటన ఉండాలి. సర్వ వృత్తుల వారికి ఒకే తండ్రి యొక్క ఒకే సత్య జ్ఞానం ఇది, ఎంతో సరళమైనది మరియు సహజమైనది అనే ధ్వని ప్రపంచంలో వ్యాపించాలి. అంటే ప్రతి సేవాకేంద్రం యొక్క వేదికపై అన్ని వృత్తుల వారు కలిసి కనబడాలి. ఏ వృత్తి వారు మిగిలిపోకూడదు. బీదవారి నుండి ధనవంతుల వరకు, గ్రామాల వారి నుండి పెద్ద పట్టణాలవారి వరకు, శ్రామికుల నుండి పెద్ద ఉద్యోగస్తుల వరకు అన్ని రకాల విశేషాత్మల యొక్క అలౌకిక కాంతి కనిపించాలి. ఈ ఈశ్వరీయ జ్ఞానం కేవలం వీరి కొరకేనా అనే మాట ఎవరి నుండి రాకూడదు. అందరి తండ్రి, అందరి కొరకు అని అనుకోవాలి. పిల్లవాని నుండి ముత్తాత వరకు అందరూ కూడా విశేషంగా మా కొరకే ఈ జ్ఞానం అని అనుభవం చేసుకోవాలి. ఏవిధంగా అయితే బ్రాహ్మణులు అయిన మీ అందరి మనస్సు లేదా హృదయం నుండి నా బాబా అనే ఒకే మాట వస్తుంది కదా అదేవిధంగా విశ్వంలోని మూలమూలల నుండి విశ్వంలోని సర్వ వృత్తుల ఉన్న ఆత్మల హృదయం నుండి మా కోసమే తండ్రి వచ్చారు, మా కోసమే ఈ జ్ఞానం అని అనాలి. జ్ఞానదాత మరియు జ్ఞానం రెండింటి కోసం అన్ని వైపుల నుండి అన్ని రకాల ఆత్మల నుండి ఇదే మాట రావాలి. సర్వ వృత్తుల వారికి సేవ అయితే చేస్తూనే ఉన్నారు కానీ ప్రతి స్థానంలో అన్ని రకాలవారు ఉండాలి. ఇటువంటి వెరైటీ

Created by Universal Document Converter

వృత్తులలో ఉన్న వారి పుష్పగుచ్ఛం బాప్‌దాదా దగ్గరకి తీసుకురండి. అప్పుడు ప్రతి సేవాకేంద్రం విశ్వంలో ఉన్న సర్వాత్మల సంఘటన యొక్క విశేష చైతన్య మ్యూజియం అయిపోతుంది. అర్థమైందా! సంప్రదింపుల్లో ఉన్న వారిని సంబంధంలోకి తీసుకువస్తూ సేవా వేదికపైకి తీసుకురండి. సమయానుసారంగా ఎవరైతే వి.ఐ.పిలు మరియు పత్రికల వారు వచ్చారో వారిని సేవావేదికపైకి తీసుకువస్తూ ఉండండి; అప్పుడు వారు నోటితో మాట్లాడినా కానీ ఆ నోటి మాటలు వారిని ఈశ్వరీయ బంధనలో బంధించే సాధనం అవుతాయి. చాలా మంచిది అని ఒకసారి అన్నారు తిరిగి సంబంధం నుండి దూరం అయిపోయారనుకోండి మర్చిపోతారు. కానీ మాటిమాటికి చాలా మంచిది, చాలా బావుంది అని అనేకుల ముందు అంటుంటే ఆ మాటలు కూడా వారిని మంచిగా తయారవ్వడానికి ఉత్సాహాన్ని పెంచుతాయి. వెనువెంట సూక్ష్మ నియమం ఏమిటంటే వారి నోటి మాట ద్వారా ఎంతమందికి పరిచయం అందుతుందో అంటే వారి పేరుమీద, వారి మాట ద్వారా ఎంతమందిపై ప్రభావం పడుతుందో ఆ ఆత్మల యొక్క భాగం (వాటా) వారికి లభిస్తుంది. అంటే వారి ఖాతాలో పుణ్యం జమ అవుతుంది. ఆ పుణ్యమే అంటే పుణ్యం యొక్క శ్రేష్ఠ కర్మ వారిని కూడా శ్రేష్ఠంగా చేసేటందుకు ఆకర్షిస్తూ ఉంటుంది. అందువలన ఇప్పుడు ప్రత్యక్షంగా తండ్రి యొక్క భూమి నుండి ఎవరు ఎంతోకొంత తీసుకుని వెళ్ళారో అది కొంచెం అయినా లేక ఎక్కువ అయినా కానీ వారితో దానం చేయించండి అంటే సేవ చేయించండి. స్థూలధనం దానం చేసిన దానికి ఫలంగా అల్పకాలిక రాజ్యం ఎలా లభిస్తుందో అదేవిధంగా ఈ జ్ఞానధనం లేదా అనుభవం అనే ధనాన్ని దానం చేయటం ద్వారా ఆ దానం వారిని కొత్తరాజ్యంలోకి వచ్చే పాత్రులుగా చేస్తుంది. చాలా బాగా ప్రభావితం అయ్యారు కానీ అలా ప్రభావితం అయిన ఆత్మల ద్వారా సేవ చేయించి ఆ ఆత్మలను కూడా సేవాబలంతో ముందుకి తీసుకువెళ్ళండి మరియు అనేకులకు నిమిత్తం చేయండి. ఏమి చేయాలో అర్థమైందా! సేవ అయితే వృద్ధిని పొందుతూనే ఉంది కానీ ఇప్పుడు క్లాస్‌కి వచ్చే విద్యార్థులలో అన్ని రకాలైనవారిని తయారుచేయండి. ఇప్పుడు విదేశీయులు సాకార రూపంగా కలుసుకునే సీజన్ పూర్తి అవుతుంది. భారతదేశవాసీయులకి ఆహ్వానం. సాకారవతనం కనుక సమయం యొక్క నియమం తయారుచేసుకోవలసి వస్తుంది కానీ ఆకారి వతనంలో ఈ బంధన నుండి ముక్తులు. మంచిది.

నలువైపుల ఉన్న ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే సేవాధారి పిల్లలకు, సదా బాబా యొక్క తోడును అనుభవం చేసుకునే సమీపాత్మలైన పిల్లలకు, సదా ఒకని స్మృతిలో ఏకీరసంగా ఉండే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter